క్లుప్తంగా

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ చరికొండ గ్రామ కమిటీని మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హరిశ్చంద్ర, ఉపాధ్యక్షుడిగా ఫకీరా, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యదర్శి సురేశ్, కోశాధికారి వరుణ్‌తో పాటు మరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను అశోక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడు సురేశ్, నాయకులు కృష్ణ, మల్లేశ్, యాదయ్య, పురుషోత్తం, రాజు, గోపాల్, అంజయ్య, శ్రీను, అరవింద్, జంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కమలందే గెలుపు

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆచారి



ప్రచారంలో ఆచారి, నాయకులు

తలకొండపల్లి: రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడుతామని బీజేపీ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం మండల అధ్యక్షుడు తిర్మణి రవిగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆచారి ప్రచారం నిర్వహించారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి ప్రజలకు సేవచేస్తున్నానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా నిలిచాని ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. కల్వకుర్తిలో కాషాయజెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి పాండు, బీబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కుమార్, కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, ఉపసర్పంచ్ అనిల్, జిల్లా కార్యదర్శి పాండు ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి హరికాంత్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, కుమార్, శాంతకుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆచారి విజయం ఖాయం..

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఆచారి గెలుపు ఖాయమని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పల్లెచెలక, బోయిన్‌గుట్ట, కోర్షకొండ తండాలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు తథ్యమని అన్నారు. బీజేపీ నాయకులు సాయిలాల్‌నాయక్, లక్ష్మన్‌నాయక్, రాందాస్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, రాజునాయక్, మునేశ్, నవీన్, మల్లేశ్, వినోద్, జగన్, రమేశ్ ఉన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ: హరిసింగ్



ఐక్యత చాటుతున్న నాయకులు

హయత్‌నగర్: కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా హరిసింగ్‌నాయక్ అన్నా రు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీలో ఆయన ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, జిల్లా ప్రజానాట్య మండలి ప్రధాన కా ర్యదర్శి వేణుగోపాలాచారి, గణేష్ నాయక్, నారాయణ, ఖాసీం, బాలస్వామి, మల్లన్న, నిరంజన్, దే వమ్మ, నవనీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి

కడ్తాల్: దివంగత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కడ్తాల్‌లో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీక్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వేనుగోపాల్, హన్మానాయక్, రాంచందర్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు యాదయ్యగౌడ్, హీరాసింగ్, తులసీరాం, సత్యంయాదవ్, రాజేందర్‌గౌడ్, మల్లయ్య, రాజేశ్, భానుకిరణ్, యవజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల డేగ కన్ను

- ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- ఇప్పటికే 60 మందికి పైగా బైండోవర్
- నేరస్తులు, మాజీ మావోల కదలికలపై నిఘా



చింతపట్లలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

యాచారం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై పోలీస్‌శాఖ నిఘా పెట్టింది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలకు ఉపక్రమించింది. శాంతిభద్రతల పేరుతో పోలీస్ శాఖ యాచారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తోంది. గత 20 ఏళ్లలో ఎన్నికల సమయంలో ఎమైనా ఘర్షణలు జరిగాయా, ఘర్షణలు జరిగితే ఎవరిపై కేసులు నమోదు చేశారు, అప్పట్లో కేసుల పాలైన వ్యక్తుల ప్రస్తుత పరిస్థితి, తప్పు ఏ పార్టీ వారిది అని కూలంకుషంగా వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో నాయకుల పరిస్థితి, ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఏ నాయకుడైనా వ్యవహరిస్తున్నారా, మాజీ మావోలు, సానుభూతిపరులు గ్రామాల్లో ఏమి చేస్తున్నారు, వారు రాజకీయాల్లోనే ఉన్నారా, ఉంటే వారి పరిస్థితి, నేరస్తుల కదలికలపై నిఘా పెట్టారు. యాచారం సీఐ సైదయ్య, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ రామాంజనేయులు ఇతర పోలీస్ సిబ్బంది నిత్యం ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానిక పోలీసులే కాక ప్రత్యేక నిఘా విభాగం అధికారులు సైతం గ్రామాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

ఆరు గ్రామాలపై ప్రత్యేక నిఘా

మండలంలోని యాచారం, గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మంతన్‌గౌరెల్లి, నక్కర్తమేడిపల్లి, నల్లవెల్లి, చింతుల్ల, మొండిగౌరెల్లి, కొత్తపల్లి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. మంతన్‌గౌరెల్లి, మొండిగౌరెల్లి, నల్లవెల్లి గ్రామాల్లో మాజీ మావోలు, గతంలో సానుభూతిపరులుగా వ్యవహరించిన వారు ఉండటం.. నక్కర్తమేడిపల్లి, చింతుల్ల, కొత్తపల్లి గ్రామాల్లో రాజకీయాల్లో ఉన్న రెండు వర్గాల మధ్య ఎప్పుడు ఏం జరుగుతుందో.. ఏ నాయకుడిపై ఎవరు దాడిచేస్తారో తెలిసే అవకాశం ఉండదు. అందుకే ఈ ఆరు గ్రామాలపై పోలీస్‌లు నిఘా పెట్టారు. వీటితో పాటు మిగితా 14 గ్రామ పంచాయతీలు, మరో 10 అనుబంధ గ్రామాలపై కూడా పోలీస్ నజర్ ఉంది. ముందు జాగ్రత్త చర్యగా ఆయా గ్రామాల్లోని కొంతమందిని పోలీస్‌శాఖ ఇన్‌ఫార్మర్లుగా నియమించుకుంది. గ్రామాల్లో ఏ చిన్న ఘర్షణ జరిగినా, వాగ్వాదాలు జరిగినా వెంటనే స్పందించేలా గ్రామానికో ఇద్దరు పోలీస్ సిబ్బందిని నియమించారు.

60కి పైగా బైండోవర్లు

ఎన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా నేరస్తులను, మాజీ మావోలను, రాజకీయ ప్రేరేపిత వ్యక్తులను, ఘర్షణలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్లు చేస్తున్నారు. యాచారం, గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇప్పటికే 60 మందికి పైగా యాచారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి ముందు బైండోవర్ చేశారు. అలాగే గ్రామాల్లో మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ వ్యాపారులను గుర్తించి బైండోవర్ చేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులతో గ్రామాల్లో పర్యటిస్తూ పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా పోలింగ్‌కు నెల రోజుల ముందు నుంచే పోలీసులు నిఘా, హెచ్చరికల నేపథ్యంలో ప్రజల్లో కూడ మార్పు కనిపిస్తుంది.

ప్రజలు సహకరించాలి



యాచారం మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి. నాయకులు ఎవరూ ఘర్షణలు పడకూడదు. ఓటుహక్కు వినియోగం, పోలింగ్ స్టేషన్లల్లో సౌకర్యాలపై సమాచారం ఇస్తే సరిచేస్తాం. మండలంలో వందశాతం పోలింగ్ అయ్యేలా చూస్తాం.

– శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్, యాచారం

ఉల్లంఘిస్తే చర్యలు



20 ఏళ్ల కిందట రాజకీయ కక్ష్యలతో నక్కర్తమేడిపల్లి తదితర గ్రామాల్లో ఘర్షణలు జరిగేవని తెలుసుకున్నాం. ప్రస్తుతం అలాంటి సంఘటనలైతే లేవు. ఎన్నికల నింబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. గ్రామాల్లో పటిష్ఠ నిఘా పెట్టాం. ఇప్పటికే పలువురిని బైండోవర్ చేశాం.

– రామాంజనేయులు, సీఐ, గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్

బీఎస్పీ అభ్యర్థిగా మల్లేశ్‌యాదవ్

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా మల్లేష్‌యాదవ్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తి మల్లేష్ యాదవ్. 30 సంవత్సరాలుగా ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘంలో పనిచేస్తున్నాడు. పలు బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం బీసీ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్‌గా కొనసాగుతున్నారు. బీఎస్పీ ద్వారా తొలిసారి రాజకీయరంగ ప్రవేశం.

అభ్యర్థి ప్రొఫైల్



పేరు:	గోరిగె మల్లేష్‌యాదవ్
పుట్టిన తేదీ:	12–10–1968
తల్లిదండ్రులు:	గోరిగే లక్ష్మమ్మ, జంగయ్య
స్వగ్రామం:	నోముల, మంచాల మండలం
భార్య:	కవిత
సంతానం:	ఒక కొడుకు, ఇద్దరూ కూతుళ్లు
విద్యాభ్యాసం:	ఎంఏ

రాజకీయ ప్రస్థానం: బీసీ ఉద్యమకారుడు, ఇబ్రహీంపట్నం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ ఏడాది బరిలో నిలిచారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా

మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న జయమ్మ

యాచారం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల భవిష్యత్‌కు భరోసా అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి.జయమ్మ పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్‌రెడ్డి స్నేహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ... కేసీఆర్ సర్కార్ హయాంలో మహిళలకు అన్నిరకాలుగా అన్యాయం జరిగిందని అన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇవ్వకపోవడం, మహిళలకు రక్షణ లేకపోవడం వంటి సంఘటనలతో ఎంతో ఇబ్బంది జరుగుతుందని అన్నారు. యాచారం మాజీ ఎంపీపీ జ్యోతినాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అమృతాసాగర్, మహిళా కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షురాలు మంజుల, యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



మంచాల: ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

మంచాల: రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మంచాల మండలంలోని ఆంబోత్ తండా నుంచి సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతో కృషి చేసిందన్నారు. ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు భద్రీనాథ్ గుప్తా, సర్పంచ్ రఘునాయక్, ఉపసర్పంచ్ రాజు, నాయకులు యాదయ్య, జానయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మాంత్రికుడు కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి మాంత్రికుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని ఎంపీపీ కృపేశ్ పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని పోచారంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నిర్వహించారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: కారుగుర్తుపై ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ మంగళవారం నల్లవెల్లిలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, లక్ష్మీపతిగౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కుర్మిద్ద, చింతుల్ల, నస్దిక్‌సింగారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాషా, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రాగన్నగూడలో..

తుర్కయంజాల్: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని మైహోమ్స్, వెంకటాద్రి టౌన్‌షిప్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కృష్ణారెడ్డి, వార్డు అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి హింసాత్మక రాజకీయాలు

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరేం చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. పట్నం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

కసిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- ముమ్మరంగా కాంగ్రెస్ నేతల ప్రచారం



ఆమనగల్లు: రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నెలరోజులు కష్టపడితే నియంత పాలన పోయి ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ మాజీ కన్వీనర్ శ్రీను, రాష్ట్ర స్వర్ణకారసంఘం ప్రచార కార్యదర్శి రాము, మాజీ వార్డు సభ్యులు నర్సింహ, మల్లేశ్‌నాయక్, ఆమనగల్లు కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండురంగయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మల్లయ్య, రమేశ్, వైఎస్సార్‌టీపీ మండల కన్వీనర్ రహీం, ఆమనగల్లు మసీదు కమిటీల అధ్యక్షులు ఖాదర్‌ఖాద్రి, గౌస్, మేడిగడ్డతాండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్‌నాయక్ తదితరులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆమనగల్లుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కలిసికట్టుగా పనిచేయలని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. మాడ్గుల మండలం దొడ్లపాడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల జెడ్పీటీసీ సభ్యుడు ప్రభాకార్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేఖ్యాతండాలో ప్రచారం..

కడ్తాల్: కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆధ్వర్యంలో మంగళవారం రేఖ్యాతండాలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, వేనుగోపాల్, జహంగీర్‌బాబా తదితరులు ఉన్నారు.

గట్టుఇప్పలపల్లిలో ఇంటింటి ప్రచారం

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డిని అఖండమైన మెజార్టీతో గెలుపించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రేణురెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని.. కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు డేవిడ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డి విజయం ఖాయం..

కడ్తాల్: కల్వకుర్తిలో కసిరెడ్డి విజయం ఖాయమని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన వెంకటరమణ, మధు, శివ, మహేశ్, విజేందర్, మధు, చంటి, మహేశ్, సాయి, శివ, సాయి, మహేశ్, కృష్ణ, యాదగిరి తదితరులు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు ఉన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు కృష్ణనాయక్, అలీం, ఖాదర్, నాజర్, శివలింగం, ఫరీద్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిధిలోని మాలెపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీనయ్య, సింగంపల్లి సర్పంచ్ ప్రేమలత నర్సింహులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. మంగళవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో కసిరెడ్డి నివాసంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ సమక్షంలో వారు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తీరు నచ్చక బీఆర్ఎస్‌ను వీడినట్లు వారు తెలిపారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం

- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్



మాడ్గుల: ప్రచారం నిర్వహిస్తున్న జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: ఎన్నికల్లో లబ్ధికోసం కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, జహంగీర్, శివకుమార్ కిరణ్, సతీష్, జగన్, రమేశ్, సైదులు, గోపి, రంజిత్, ప్రవీన్, అబ్బు, మత్తయ్య, అఫ్సర్, మైసయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..

మాడ్గుల: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. మాడ్గుల మండలం అన్నెబోయినపల్లి, సుద్దపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీనేఅధికారంలోకి రావాలని అన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, అన్నెబోయినపల్లి సర్పంచ్ కళయాదయ్య, సుద్దపల్లి ఉప సర్పంచ్ శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ చంటి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కడ్తాల్: మండల పరిధిలోని బాలాజీనగర్, రేకుల కుంటతండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు మంగళవారం జెడ్పీటీసీ దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ హరిచంద్‌నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, దేవ్‌సింగ్, కిషన్, పవన్, హనుమా, అమర్‌సింగ్ ఉన్నారు.

మరోసారి పట్టం కట్టండి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా మంగళవారం కడ్తాల మండల పరిధిలోని రావిచేడ్‌లో ఎంపీటీసీ గోపాల్, ఉపసర్పంచ్ వెంకటేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్‌తో కలిసి వారు ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం: సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మైబెల్లి అన్నారు. ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలో ఉన్న విద్యాంజలి కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత, పోలీసు సిబ్బంది మీనాకుమారి, రాజు పాల్గొన్నారు.

చివరి శ్వాసవరకు బీఎస్పీలోనే ఉంటా

ఎమ్మెల్యే అభ్యర్థి మల్లేష్‌యాదవ్

ఇబ్రహీంపట్నం: నా చివరి శ్వాస ఉన్నంత వరకూ బీఎస్పీలోనే ఉంటానని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి గోరిగే మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఆ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 60 నుంచి 70 ఎమ్మెల్యే సీట్లను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే బీసీ ఉద్యమ నాయకుడైన తనకు ఈ స్థానం నుంచి పోటీలో ప్రవీణ్‌కుమార్ నిలబెట్టారన్నారు. బీఎస్పీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. బీఎస్పీతోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. ఏనుగు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గ్యార మల్లేష్, గణేశ్, జగన్, రాములు, దాస్ పాల్గొన్నారు.